# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.13.08-2018.**

## <u>అధిక మొత్తంలో చీటీలు వేసి మోసం చేసిన కేసులో భార్య భర్తలకు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.350/ 2010 సెక్షన్ 420 ఐ.పి.సి. 4 ఆఫ్ చిట్స్ బ్యానింగ్ యాక్ట్ 1978** కేసులో నిందితులైన విజయవాడ, అయ్యప్ప నగర్‌కు చెందిన గార్లపాటి వెంకట వరప్రసాద్(48), గార్లపాటి లీలా రాణి(43)లకు ది.13.08.2018న ఛీప్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితులకు ఒక్కొక్కరికి రూ.5,000 జరిమాన విధిస్తూ కోర్టు తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాధి విజయవాడ, పటమట, అయ్యప్పనగర్‌కు చెందిన మద్దాలి రాజ్యలక్ష్మీ(37) గారు తన భర్త పిల్లలతో నివసిస్తుండగా అదే ప్రాంతానికి చెందిన పై భార్య భర్తలు ఇద్దరు జనరల్ స్టోర్సును నడుపుతూ ప్రైవేట్‌గా చిటీలు వేస్తుండగా వారిద్దరు ఫిర్యాధి దగ్గరుకు వచ్చి 10 సంవత్సరాల నుండి కిరాణా మరియు ఫ్యాన్సీ షాపుతో పాటు గ్రూపు చిటీ పాటలను కూడా నిర్వహిస్తున్నానట్లు, వారి పేరుతో పటమటలో సొంత ఇల్లు మరియు అయ్యప్ప నగర్ మూడు సొంత ఇల్లులు మరియు కొన్ని ఫ్లాట్‌లు కూడా వారి పేరన ఉన్నాయని ఆర్థికంగా స్థిరపడినాము అని, మా దగ్గర మీరు చిటీలు వేసినట్లుయితే మీ పిల్లల చదువుకు మరియు ఇతర అవసరాలకు ఉపయోగపడగాయని నమ్మ బలికి ఫిర్యాది మరియు తన సమీపబందువులతో కలసి వారి వద్ద సుమారు రూ.6 లక్షల వరకు చీటిలను కట్టగా వాటిని గురించి అడుగగా పై నిందితులిద్దరు సరైన సమాదానం చెప్పకుండ మీచేతనైన పని చేసుకోమని బెదిరిస్తున్నట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ పి.మురళీ రామ కృష్ణ గారు కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడంజరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితులైన విజయవాడ, అయ్యప్ప నగర్‌కు చెందిన గార్లపాటి వెంకట వరప్రసాద్(48), గార్లపాటి లీలా రాణి(43)పై కేసు నిరూపించ బడటంతో,ఛీప్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు శ్రీ భూపాల్ రెడ్డి గారు, ఈ రోజు అనగా ది.13.08.2018న నిందితులకు ఒక్కొక్కరికి రూ.5,000 జరిమాన విధిస్తూ కోర్టు తీర్పునివ్వడం జరిగింది.

--xx--